

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శుక్రవారం | 3.04.2026 | సంపుటి : 3 | సంచిక: 62 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | FRIDAY | 3.04.2026 | VOLUME : 3 | ISSUE : 62 | PAGES: 8 | COST: 2/- |

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




# అమిత్ షా టార్గెట్ మిస్సయ్యిందా?

లేక ఆపరేషన్ పూర్తయ్యిందా?
కగార్ కు చిక్కని గణపతి
గడువు దాటినా జాడ లేని దళపతి

హైదరాబాద్, ఏప్రిల్ 2:


కేంద్ర బీజేపీ సర్కార్ చేపట్టిన కగార్ ఆపరేషన్ ద్వారా మావోయిస్టు పార్టీపై గట్టి దెబ్బ పడినా, ఆ పార్టీ కీలక సిద్ధాంతకర్త గణపతిని పట్టుకోవడంలో విఫలమైంది. మార్చి 31 నాటికి లక్ష్యాన్ని చేరుకోవాలని భావించిన కేంద్రం, భారీ స్థాయిలో మిలిటరీని వినియోగించినప్పటికీ ప్రధాన లక్ష్యాన్ని సాధించలేక పోయింది. దేశవ్యాప్తంగా వచ్చిన విమర్శలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా

మిగతా 2వ పేజీలో..



## కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ..
# ఉండేదెవరో..ఊడెదెవరో..?

- మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికే ఛాన్స్
- ఆశల పల్లకిలో పలువురు నేతలు
- పలువురు మంత్రుల్లో గుబులు
- అయిదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం విస్తరణ
- సామాజిక న్యాయంపై ఇప్పటికే కసరత్తు



3

## కాళేశ్వరం పేరుతో
# ప్రజాధనం లూటీ

### కేసీఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం

ఏటీఎంలా ప్రాజెక్టును వాడుకున్నారు
ఐదు మండలాలపై నాడు నోరు మెదపలేదు
అవినీతిపై కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
రాజ్యసభలో సురేష్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



3



## చేనేత ఆర్డర్ల రద్దుతో
# కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం.. కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 2:

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని
# కించపరుస్తారా?

- ఆ మండలాలను అప్పగించిన పాపం బీజేపీదే
- కాళేశ్వరంపై రేవంత్ దుష్ప్రచారాన్నే వల్లెవేశారు
- నాడు ప్రశంసలు.. నేడు రాజకీయ లబ్ది కోసం అబద్ధాలు
- ఈ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూనే గొంతు కోస్తారా
- రాజ్యసభలో కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం

3




## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

3



## గ్యారంటీలపై సందేహాలా..
# తెలంగాణకు రండి

- అవినీతి, కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్, విజయన్
- కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు.. ప్రజల హక్కు
- యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

2

## రాష్ట్రవ్యాప్తంగా
# గ్రామసభలు

- సభల్లో సీఎం రేవంత్ సందేశం విడుదల



2




3


## 24 నుంచి స్కూళ్లకు
# వేసవి సెలవులు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

## సమస్యల 'ధరణి'ని
# బంగాళాఖాతంలో వేశాం

- అసెంబ్లీ సమావేశాల్లో ఉగ్రవాదుల్లా ప్రతిపక్ష నాయకులు
- ప్రజా ప్రభుత్వానికి మీ దీవెనలు కావాలి
- విరాయిపల్లిలో 'భూభారతి' ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

.. వివరాలు 2లో




## నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

- పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹62



## పరిశోధన, విస్తరణల్లో
### సంయుక్త భాగస్వామ్యం

ప్రత్యేక పంటలు, ప్రాసెసింగ్ పరిశ్రమలపై చర్చ
మంత్రి తుమ్మలతో యూఎఫ్ ప్రతినిధుల సమావేశం

2


## సైబర్ నేరాల కేసు
# మరో కీలక మలుపు

### మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగుల అరెస్ట్

ఖమ్మం, ఏప్రిల్ 2:

సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రై కేసులో సీఆర్‌వోలు

మిగతా 2వ పేజీలో..



# నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

- పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ

**రంగారెడ్డి, ఏప్రిల్ 2:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు. తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.



## గ్యారంటీలపై సందేహాలా..

# తెలంగాణకు రండి

- అవినీతి, కుటుంబ పాలనలో ఒకేలా కేసీఆర్, విజయన్
- కేంద్ర నిధులు మోదీ కరుణ కాదు.. ప్రజల హక్కు
- యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదలలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**కొచ్చి, ఏప్రిల్ 2 :**

యూడీఎఫ్ ప్రకటించిన గ్యారంటీలపై విమర్శలు చేస్తున్నవారు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తే ట్రాక్ రికార్డు అర్థమవుతుందని తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన మంత్రులు తెలంగాణకు వస్తే గ్యారంటీల అమలు ఎలా జరుగుతోందో చూపిస్తామని చెప్పారు. కొచ్చిలో యూడీఎఫ్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళలో విజయన్ పాలన ముగిసిందని, యూడీఎఫ్ స్వర్ణయుగం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

**పినరయి–కేసీఆర్ పాలనలపై విమర్శలు**

విజయన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీఎం తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని, కేరళను "మోదీ బ్రదర్స్" పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. శబరిమల ఘటనను ప్రస్తావిస్తూ దేవుడి సొంత రాష్ట్రంలో దేవుడి ఆస్తికీ రక్షణ లేదని అన్నారు. కుటుంబ పాలన, అవినీతి, అసమర్థత విషయంలో పినరయి విజయన్, కేసీఆర్ పాలనల్లో పోలికలున్నాయని విమర్శించారు. తెలంగాణలో వచ్చిన మార్పు తరహాలో కేరళలోనూ ప్రజలు మార్పు తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. విమర్శించడం తన స్వభావమని, రాజకీయంగా ప్రత్యర్థులను ప్రశ్నించడం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

**హామీల అమలులో తెలంగాణ మోడల్**

కేరళలో యూడీఎఫ్ గ్యారంటీలు అమలు సాధ్యమా అన్న సందేహాలకు సమాధానం తెలంగాణేనని సీఎం పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి కేబినెట్ సమావేశం నుంచే హామీల అమలు ప్రారంభించామని తెలిపారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా అందిస్తున్నామని చెప్పారు. 67,173 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, ఎంపికైన వారికి ప్రజల సమక్షంలో నియామక పత్రాలు అందజేశామని వివరించారు.

**మహిళలకు ప్రాధాన్యం, సంక్షేమ పథకాల అమలు**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. ఉచిత ప్రయాణంతో మహిళలకు నెలకు రూ.6-7 వేల వరకు ఆదా అవుతోందని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**ఆర్థిక లక్ష్యాలు, కేంద్ర నిధులపై వ్యాఖ్యలు**

తెలంగాణ రైజింగ్ విజన్2047 ప్రకారం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని సీఎం చెప్పారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.8 శాతంగా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమని నిరూపించామని తెలిపారు. కేంద్ర నిధులు ప్రధాని కరుణ కాదని, రాష్ట్ర హక్కు అని ప్రజలకు తెలియజేస్తామని స్పష్టం చేశారు.


**కేరళలో 'ఇందిరా ఐదు గ్యారంటీలు' ప్రకటన**

కేరళలో యూడీఎఫ్ మహిళలకు కేఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కాలేజీ విద్యార్థినులకు నెలకు రూ.1,000 సహాయం, పింఛన్లను రూ.3 వేలకు పెంపు, ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, యువతకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు వంటి ఐదు గ్యారంటీలు ప్రకటించింది. వీటితో పాటు సముద్ర, విమానయాన రంగాల్లో డ్రీమ్ ప్రాజెక్టులు, వయనాడ్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు వాగ్దానాలు ఉన్నాయి.

# సమస్యల 'ధరణి'ని బంగాళాఖాతంలో వేశాం

- అసెంబ్లీ సమావేశాల్లో ఉగ్రవాదుల్లా ప్రతిపక్ష నాయకులు
- ప్రజా ప్రభుత్వానికి మీ దీవెనలు కావాలి
- విఠాయిపల్లిలో 'భూభారతి' ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఆమనగల్లు, ఏప్రిల్ 2 :**



పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించని 'ధరణి'ని బంగాళాఖాతంలో పడేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని విఠాయిపల్లి గ్రామంలో సమీకృత భూభారతి పోర్టల్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తు ప్రణాళిక ఆధారంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని{నీ ప్రణాళికాబద్ధంగా ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించి అమలు చేస్తున్నామని చెప్పారు. 5,270 గ్రామాలలో వీఆర్వోలను ఏర్పాటు చేశామని, అదేవిధంగా లైసెన్సుడ్ సర్వేయర్లకు ఆరు నెలలు శిక్షణ అందించి నియమించామని గుర్తు చేశారు. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామన్నారు. ఈ పోర్టల్‌ను గురువారం నుంచి ఐదు మండలాల్లో ప్రయోగత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఫలితాలన"బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి ముందుకెళ్లాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో మొదటగా ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి, నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, ఆయా జిల్లాల కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నాయకులు ఉగ్రవాదులుగా వ్యవహరించారంటూ ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయాలు చేయడం భావ్యం కాదన్నారు. అసెంబ్లీలో జరిగిన సంఘటన వారి విజ్ఞతకే వదిలేస్తున్నామంటూ ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగి ప్రవర్తించాలని మంత్రి సూచించారు. గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా ఇంటి నుంచే పొందేలా ఫోటోలు తయారు చేశామన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కుప్పగండ్ల చెదురువెల్లిలో భూ సమస్యల పరిష్కారాన్ని కృషిచేయాలన్నారు. అదే విధంగా ఆమనగల్‌లో డంపింగ్ యార్డు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్యా, కౌన్సిలర్ అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కండె సాయి, తహసిల్దార్ ఫహీం ఖాద్రి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అమిత్ షా టార్గెట్ మిస్సయ్యిందా?

మొదటిపేజీ తరువాయి



పట్టించుకోలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

గత సంవత్సరం ఆగస్టు 10న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశానికి గణపతి హాజరయ్యారని, ఆ తర్వాత ఆయన పార్టీతో సంబంధాలు తెంచుకున్నారంటూ సీనియర్ మావోయిస్టులు వెల్లడించారు. ఆగస్టు తర్వాత ఆయన భారత్‌లో ఉన్నారా లేక విదేశాలకు వెళ్లిపోయారా అన్నది స్పష్టత లేకుండా మారింది. నేపాల్‌లో కూడా మావోయిస్టులకు మద్దతు ఉండటంతో, బీహార్, జార్ఖండ్ నెట్‌వర్క్ సహాయంతో ఆయన అక్కడికి వెళ్లి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల బీర్పూర్‌కు చెందిన లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఎమర్జెన్సీ అనంతరం 1976 నుంచే అజ్ఞాత జీవితం ప్రారంభించారు. 1980 తర్వాత పూర్తిగా భూగర్భ కార్యకలాపాల్లోనే కొనసాగుతూ, పీపుల్స్ వార్ పార్టీకి కీలక నేతగా ఎదిగారు. కేంద్ర కార్యదర్శి జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆయన ప్రజల్లో చాలా అరుదుగా మాత్రమే కనిపించారు.

మావోయిస్టులపై కేంద్రం చేపట్టిన ఆపరేషన్లలో వెయ్యికి పైగా నక్సలైట్లు మృతి చెందగా, 12 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. మరో ఎనిమిది మంది లొంగిపోయారు. బసవరాజ్ మృతి తర్వాత పార్టీ గందరగోళంలో పడింది. ప్రస్తుతం గణపతి సహా కొద్ది మంది కీలక నేతలు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నట్లు అమిత్ షా పార్లమెంటులో తెలిపారు. ఒకప్పుడు 13 రాష్ట్రాలకు విస్తరించిన మావోయిస్టు ప్రభావం ఇప్పుడు నాలుగు, ఐదు జిల్లాలకు పరిమితమైంది. అయినప్పటికీ గణపతి లాంటి కీలక నేతను పట్టుకోలేకపోవడం నిఘా వ్యవస్థల వైఫల్యంగా భావిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు కూడా గణపతి గురించి సమాచారం ఇవ్వకపోవడం విచారణను మరింత క్లిష్టం చేస్తోంది.

మరోవైపు, గణపతి లొంగుబాటు కోసం ఆయన తనయుడు శ్రీనివాస్ విడుదల చేసిన వాయిస్ రికార్డు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. "నాన్న మీరు రావాలి, మిమ్మల్ని చూడాలని ఉంది" అంటూ చేసిన విజ్ఞప్తి భావోద్వేగాన్ని రేకెత్తించింది. గణపతి ఎక్కడ ఉన్నారు, ఎప్పుడు బయటకు వస్తారు అన్నదానిపై ఆసక్తి దేశవ్యాప్తంగా కొనసాగుతోంది.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు


- సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు.. సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాల పై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరువాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం.



ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు..ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు



# సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి

ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిప•టో కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

మొదటిపేజీ తరువాయి

ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.గ్ •స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.



# పరిశోధన, విస్తరణల్లో సంయుక్త భాగస్వామ్యం

- ప్రత్యేక పంటలు, ప్రాసెసింగ్ పరిశ్రమలపై చర్చ
- మంత్రి తమ్మలతో యూఎఫ్ ప్రతినిధుల సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

ఫ్లోరిడా విశ్వవిద్యాలయం(Florida University) సహజ వనరులు, పర్యావరణ పాఠశాల డైరెక్టర్ డా. కె.రమేష్ రెడ్డి నాయకత్వంలోని ప్రతినిధుల బృందం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (Minister Thummala Nageshwar Rao) ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంతో కలిసి పరిశోధన, విస్తరణ, విద్యా రంగాల్లో సంయుక్త భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం తరపున ప్రతిపాదించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఫ్లోరిడా విశ్వవిద్యాలయం కలిసి తెలంగాణ డిజిటల్, సుస్థిర వ్యవసాయ వ్యవస్థల కేంద్రం (టీడీఎసఏసీ) స్థాపనపై కూడా చర్చించారు. ఈ భాగస్వామ్యం ద్వారా డిజిటల్, ఖచ్చిత వ్యవసాయం, ఏఐ ఆధారిత వ్యవస్థలు, రిమోట్ సెన్సింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక పద్ధతులను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. అలాగే వాతావరణ మార్పులకు అనుగుణమైన పంటలు అభివృద్ధి, నేల ఆరోగ్య సంరక్షణ, నీటి వినియోగ సమర్థత పెంపు వంటి అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ప్రత్యేకంగా తెలంగాణలో స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి అధిక విలువ పంటల సాగు, వాటికి సంబంధించిన ప్రాసెసింగ్ టెక్నాలజీలు, పరిశ్రమల స్థాపన ద్వారా రైతులకు అధిక ఆదాయం అందించే అవకాశాలపై కూడా చర్చ జరిగింది. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసి రైతులకు మార్కెట్ అవకాశాలను విస్తరించే దిశగా కలిసి పనిచేయొచ్చని ప్రతినిధులు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా బలోపేతం చేయడం, రైతుల ఆదాయం పెంచడం దిశగా ఇలాంటి అంతర్జాతీయ భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



ఈ కార్యక్రమాల అమలుకు సంబంధించి ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మాజీ ఎన్జీరంగా యూనివర్సిటీ వీసీ డాక్టర్ ఎస్.రఘువర్ధన్ రెడ్డి, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

- **పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పిలుపు**

**సంగారెడ్డి, ఏప్రిల్ 2:**

కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు (Harish rao )పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి. ఆరిఫ్, మరో 25 మంది సభ్యులు బీఆరఎస్ సీనియర్ నాయకుడు బాలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుగ్గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని, ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు.. కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు.. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది అని విమర్శించారు. యువతతోపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటిమంది మహిళలకు నెలకు రూ.2500 చొప్పున ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్నీ దారుణంగా మోసం చేసిందన్నారు.

ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ పటాన్‌చెరు ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరుస్తారా?

- **ఆ మండలాలను అప్పగించిన పాపం బీజేపీదే**
- **కాళేశ్వరంపై రేవంత్ దుష్ప్రచారాన్నే వల్లెవేశారు**
- **నాడు ప్రశంసలు.. నేడు రాజకీయ లబ్ది కోసం అబద్ధాలు**
- **ఈ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూనే గొంతు కోస్తారా**
- **రాజ్యసభలో కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం**

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తనలోని వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని, తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్‌రెడ్డి (MP Kishan Reddy) నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడని బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్‌రావు (MLA Harish Rao ) ధ్వజమెత్తారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతంలోని ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం అని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికీ□ బీజేపీ ప్రభుత్వమేనని, ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని అన్నారు.

ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు పార్లమెంటు సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారు.. ఇది మీ కుట్రకు నిదర్శనం.. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యం అని ఆయన విమర్శించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా.. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా.. ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా.. ఏది అబద్ధం కిషన్ రెడ్డీ అని ప్రశ్నించారు.

**కాళేశ్వరం జలాలను చూపించేందుకు సిద్ధం**

పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు తాను సిద్ధం.. వచ్చేందుకు మీకు దమ్ముందా అని హరీష్‌రావు సవాల్ విసిరారు. మీరు కేబినెట్ మంత్రిగా ఉండి ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని మండిపడ్డారు. మీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారులు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా.. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా అని నిలదీశారు. కాళేశ్వరం వల్ల ఉపయోగం లేదని గొంతు చించుకున్న కిషన్ రెడ్డి గారూ.. గతంలో మీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా.. అవివేకం అంటారా.. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా(చాప్టర్ 8) రిపోర్టు ప్రకారం '2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే అని కుండబద్దలు కొట్టింది. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా అని అడిగారు. పూటకో తీరు మాట్లాడటం రాజనీతి అనిపించుకోదన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని తమ ఎంపీ సురేశ్ రెడ్డి మాట్లాడితే మీరు దాన్ని సమర్థించకపోగా ఉల్టా వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారన్నారు. ఎనిమిది మంది మీ ఎంపీలు, ఎనిమిదిమంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణవాదాన్ని తొక్కిపెట్టడం సిగ్గుచేటు అని హరీష్‌రావు అన్నారు.



# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- **ఏటీఎంలా ప్రాజెక్టును వాడుకున్నారు**
- **ఐదు మండలాలపై నాడు నోరు మెదపలేదు**
- **అవినీతిపై కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్**
- **రాజ్యసభలో సురేష్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:**

రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారింద ని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగాయని, కాళే□శ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని, అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. విలీనం తర్వాత కూడా ఆయన సోనియాగాంధీ ఇంటికి వెళ్లారని తెలిపారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఆయనపై ఎందుకు విచారణ జరపలేదని కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికి రాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందని అన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుందని, ఇంజినీర్లను కూడా అడగకుండా ప్రాజెక్టు చేపట్టారని విమర్శించారు. రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని పునరుద్ఘాటించారు.

# పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

- **నేటి నుంచే ఈ విధానం అమలు**
- **23 సింగల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాల ప్రకటన**

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. మల్టీప్లెక్స్ తరహాలో పర్సంటేజీ విధానంలోనే సినిమాలను ప్రదర్శించాలని హైదరాబాద్‌లోని 23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఎగ్జిబిటర్లకు రెవెన్యూ షేర్ ఇలా.. సినిమా ప్రదర్శితమైన తొలివారం 60 శాతం, రెండోవారం 50 శాతం, మూడోవారం 40 శాతం. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన విడుదల చేసింది. 23 మంది ఎగ్జిబిటర్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ను ఇటీవల సంప్రదించి.. తెలంగాణలోని పలువురు అగ్ర శ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి థియేటర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ఉన్న ప్రీమియం థియేటర్లని, వాటిలో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలున్నాయని, అయితే ఈ థియేటర్ల నిర్వహణకు చాలా ఖర్చవుతోందన్నారు. ప్రస్తుత అద్దె విధానంతో వారు మనుగడ సాగించలేకపోతున్నామని తెలిపారు. పర్సంటేజీ ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శిస్తామన్న తమ ప్రపోజల్‌ను డిస్ట్రిబ్యూటర్లు అంగీకరించారని చెప్పారు. శశిధర్ రెడ్డి మాత్రమే నిర్మాతలు, ఇతర భాగస్వాములతో మరింత చర్చించి, ఆ తర్వాత అభిప్రాయం చెబుతామన్నారని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్‌లలో సినిమాలను కేవలం శాతం ప్రాతిపదికనే ప్రదర్శిస్తామని, ఇది విడతల వారీగా జరుగుతుందని ఎగ్జిబిటర్లు తెలిపారని ఫిల్మ్ ఛాంబర్ ప్రకటనలో పేర్కొంది. మార్చి 11న బెంగళూరులో జరిగిన దక్షిణ భారత



ఎగ్జిబిటర్ల సమావేశం లోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. మన తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల సింగిల్ స్క్రీన్‌లు పర్సంటేజీ విధానాన్ని మాత్రమే అనుసరిస్తున్నాయి. సింగిల్ స్క్రీన్‌ల మనుగడ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలకు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. రెంటల్ విధానానికి బదులు పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన కోసం ఎప్పటి నుంచో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 23 థియేటర్ల యాజమాన్యాలు ముందడుగు వేశాయి.

# ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- **అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యేలోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

# కాంగ్రెస్ నేత కాటా అరెస్ట్

- **గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత**

**సంగారెడ్డి, ఏప్రిల్ 2:**

ఆర్‌సీ పురంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కాటా శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని.. తడి బట్టలతో గుడిలో ప్రమాణం చేస్తానని కాంగ్రెస్ నేత తెలిపారు. అందులో భాగంగా గురువారం ఉదయం బీరంగూడ శివాలయం వద్ద ప్రమాణం చేయడానికి వాహనంలో బయలుదేరారు కాటా శ్రీనివాస్. ఇంటి బయటే పోలీసులు ఆయన వాహనాన్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. శివాలయం వద్దకు వెళ్లే తీరుతానని కాటా శ్రీనివాస్ పట్టుబట్టారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తన కుటుంబ సభ్యులను గుడికి అనుమతించాలని పోలీసులను శ్రీనివాస్ కోరారు. చివరకు కాటా శ్రీనివాస్ గౌడ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు హైదరాబాద్ వైపు తరలించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై కాటా శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు, కాటా శ్రీనివాస్‌పై ఎమ్మెల్యే ప్రత్యారోపణలు చేయడంతో వార్ మొదలైంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తనపై చేసిన అవినీతి ఆరోపణలు నిజమైతే శివాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు పూర్తిగా కట్టుబడి ఉన్నానని, గుడిలో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని కాటా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సవాల్‌పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంకా స్పందించలేదు.

## చికెన్ సెంట్లర బంద్‌తో
# దిగివచ్చిన పౌల్ట్రీలు

- **డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

చికెన్ సెం టర్ల బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివ చ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ. 125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగా నే కిలోకు రూ.15, ఆపైన ఇచ్చేందుకు ముం దుకొచ్చాయి. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించుకున్నట్టు ఉ మ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది.

బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియు లు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చే శారు. నాటు కోడి రేటు సాధారణంగా ఎక్కు వగానే ఉంటుంది కనుక మామూలు రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువ. బంద్‌తో నాటు కోళ్ల పెంపకందారులు వీటిని మార్కెట్‌కు తరలించగా సాధారణ ధరకన్నా ఎక్కువైనా వినియోగదారులు కొనుగోలు చేశారు. చికె న్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయం గా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధ ర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినా దాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని, విధానపరంగా చికెన్ ధరలు, కమీషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని, పౌల్ట్రీ కంపెనీల కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.




## కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ..
# ఉండేదెవరో..ఊడెదెవరో..?

- **మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికే ఛాన్స్**
- **ఆశల పల్లకిలో పలువురు నేతలు**
- **పలువురు మంత్రుల్లో గుబులు**
- **అయిదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం విస్తరణ**
- **సామాజిక న్యాయంపై ఇప్పటికే కసరత్తు**

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

మంత్రివర్గ విస్తరణ అనగానే ఆశావహుల మధ్య పోటీ తీవ్రంగా ఉండటం సహజం. అదే సమయంలో ప్రస్తుత మంత్రుల్లో కొందరికి తమ పదవిపై గుబులు పెరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కేబినెట్‌లో మార్పులు తప్పవన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మార్పుల్లో ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొంతమంది మంత్రులు తమ శాఖల్లో ఆశించిన స్థాయిలో పనితీరు కనబరచలేకపోయారనే అభిప్రాయం ఒకవైపు ఉండగా,



మరోవైపు వారిపై వచ్చిన ఆరోపణలు కూడా మార్పులకు కారణమవుతాయని సమాచారం. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధిష్ఠానం పునర్వ్యవస్థీకరణపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 16మంది మంత్రులు కొనసాగుతుండగా, మొత్తం 18 మందికి అవకాశం ఉండటంతో ఇద్దరికి కొత్తగా అవకాశం లభించనుంది. అయితే కొందరిని తప్పిస్తే మరో ముగ్గురికి అవకాశం కలిపి మొత్తం అయిదుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందని అంచనా.

ఈ అయిదు స్థానాల కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిపి దాదాపు 16 మంది పోటీ పడుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కసరత్తు కొనసాగుతోంది. అసెంబ్లీ సమావేశాల తర్వాతే విస్తరణ ఉంటుందని భావించినప్పటికీ, అయిదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారం కారణంగా ప్రక్రియ కొంత వాయిదా పడింది. ఎన్నికల అనంతరం కేబినెట్ విస్తరణ జరగనుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈసారి లంబాడా, మున్నూరు కాపు వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్డి వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్‌రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అలాగే వరంగల్ ప్రాంతానికి మరొకరికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ నేపథ్యంలో దొంతి మాధవరెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి పేర్లు ముందుకు వస్తున్నాయి.

లంబాడా వర్గం నుంచి రాంచంద్రనాయక్, బాలూనాయక్, శంకర్‌నాయక్ పేర్లు చర్చలో ఉండగా, బీసీ వర్గం నుంచి ఎమ్మెల్సీ విజయశాంతి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆమెకు ఈసారి అవకాశం దక్కే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, సీఎం సన్నిహితుడు ఆది శ్రీనివాస్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి.

కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. పదవులు కోల్పోయే వారికి అవమానం జరగకుండా పార్టీ లోపలే కీలక బాధ్యతలు ఇవ్వాలని యోచిస్తున్నారు. చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ వంటి పదవుల్లో వారికి అవకాశం కల్పించే అవకాశాలున్నట్లు సమాచారం.



సంపాదకీయం

# జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్–బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్–బీ కింద మచిలీపట్నం (మా) –విజయవాడ (వి)–గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం–విజయవాడ–గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారు–స్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# దేశంలో డిజిటల్ జనగణన ప్రారంభం

- స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న రాష్ట్రపతి, ప్రధాని!
- తొలిసారిగా ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా గణన
- మొదటి రోజే 55 వేల కుటుంబాల స్వీయ నమోదు..
- ఈసారి కులగణన కూడా!

**న్యూఢిల్లీ, ఏప్రిల్2:** భారతదేశ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశవ్యాప్తంగా మొదటిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమం మొదలైంది. ఈ చారిత్రాత్మక స్వీయ నమోదు ప్రక్రియలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన కుటుంబ వివరాలను నమోదు చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా డిజిటల్ పద్ధతిలో వివరాలు సమర్పించారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. వీరితో పాటు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం, జనగణన ప్రారంభమైన తొలిరోజే సుమారు 55 వేల కుటుంబాలు స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకోవడం విశేషం.

### రెండు దశల్లో ప్రక్రియ - 16 భాషల్లో యాప్


ఈసారి జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తోంది. మొదటి దశలో గృహాల గణన, రెండో దశలో జనాభా లెక్కింపు చేపడతారు. ఈసారి ప్రత్యేకంగా కులగణన కూడా ఉండటంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది. ప్రజలు తమకు వీలైన సమయంలో ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా 16 భాషల్లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మొదటి దశ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతి రాష్ట్రంలో క్షేత్రస్థాయి సర్వేకు 15 రోజుల ముందే స్వీయ నమోదు ప్రక్రియ అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.





# హర్మూజ్ జలసంధి పునరుద్ధరణకు 40 దేశాల కసరత్తు

- భారత్‌కు ఆహ్వానం!
- బ్రిటన్ నేతృత్వంలో కీలక సమావేశం..
- వర్చువల్‌గా పాల్గొననున్న విదేశాంగ కార్యదర్శి
- చమురు రవాణాకు ఆటంకం కలగకుండా అంతర్జాతీయ ప్రయత్నాలు



**న్యూఢిల్లీ:** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ముమ్మర ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, బ్రిటన్ నేతృత్వంలో ఒక కీలక సమావేశం ఏర్పాటు కానుంది. ఈ చర్చల్లో పాల్గొనాల్సిందిగా భారత్ సహా 40కి పైగా దేశాలను ఆహ్వానించారు.

### భారత్ భాగస్వామ్యం

బ్రిటన్ ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి భారత్ తరఫున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వర్చువల్‌గా హాజరుకానున్నట్లు కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. అయితే, ఈ సమావేశంలో అమెరికా పాల్గొనకపోవడం గమనార్హం. అంతర్జాతీయ వాణిజ్యానికి, ముఖ్యంగా భారతదేశ ఇంధన అవసరాలకు హర్మూజ్ జలసంధి గుండా సాగే నౌకాయానం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం కావడంతో భారత్ ఈ చర్చలను కీలకంగా భావిస్తోంది.

### సురక్షిత రవాణాపై దృష్టి:

జలసంధిలో నౌకలు నిరాటంకంగా, సురక్షితంగా ప్రయాణించేలా చూడటంపై భారత్ ఇప్పటికే ఇరాన్ సహా పలు దేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు జరుపుతోంది. ఈ చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ వెల్లడించారు. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో స్థిరత్వం రావాలంటే హర్మూజ్ జలసంధి గుండా రవాణా పునరుద్ధరణ అనివార్యమని భారత్ తన గళాన్ని వినిపిస్తోంది. ఈ 40 దేశాల ఉమ్మడి ప్రయత్నం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం చూపిస్తున్న ప్రభావాన్ని తగ్గించే దిశగా ఒక కీలక అడుగుగా భావించవచ్చు.

# అమెరికా తలవంచే వరకు యుద్ధం ఆగదు

### ఇరాన్ సైన్యం తీవ్ర హెచ్చరిక!

### మా సామర్థ్యం దెబ్బతినలేదు.. ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవం

### భారత మిత్రులు సురక్షితమే: ఇరాన్ భరోసా

**ఢిల్లీ:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో ఇరాన్ సైన్యం అమెరికాపై నిప్పులు చెరిగింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన బలహీనపడ్డాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ మిలిటరీ కమాండ్ తీవ్రంగా ఖండించింది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపంతో లొంగిపోయే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా ఒక ప్రకటనను విడుదల చేసింది.

### ట్రంప్ వాదనలు అవాస్తవం:

తమ సైనిక మౌలిక సదుపాయాలు, క్షిపణి వ్యవస్థలు, డ్రోన్ కేంద్రాలను ధ్వంసం చేశామన్న ట్రంప్ ప్రకటనలో నిజం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా నిఘా వర్గాలకు తమ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి పూర్తి సమాచారం లేదని ఎద్దేవా చేసింది. ఇరాన్‌ను 'రాతి యుగం'లోకి పంపిస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చ తెచ్చే నేరాలను ఆధునిక ప్రపంచంలోకి తెస్తున్న అమెరికాయే అసలైన రాతియుగపు ఆలోచనలు చేస్తోందని దుయ్యబట్టింది. అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు తమ వద్ద పటిష్టంగా ఉన్నాయని పునరుద్ఘాటించింది.

### భారతీయులకు భరోసా:

యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో ఉన్న 'భారత మిత్రులు' అందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 'ఎక్స్' వేదికగా భరోసా ఇచ్చింది. అంతకుముందు హర్మూజ్ జలసంధి భవిష్యత్తును ఇరాన్, ఒమన్ దేశాలు మాత్రమే నిర్ణయిస్తాయని దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం చేసిన పోస్టును రీట్వీట్ చేస్తూ, భారతీయుల భద్రతపై స్పష్టతనిచ్చింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ స్థాయిలో యుద్ధ తీవ్రత ఏ స్థాయికి చేరుతుందోనన్న ఆందోళనను పెంచుతున్నాయి.

# ట్రంప్ వ్యాఖ్యలపై మేక్రాన్ సీరియస్

- 'అవి ఆయన స్థాయికి తగవు' అంటూ చురకలు!
- ఫ్రాన్స్ అధ్యక్షుడిపై అమెరికా అధ్యక్షుడి వ్యక్తిగత విమర్శలు
- వ్యక్తిగత దూషణలు మాని పశ్చిమాసియాపై దృష్టి పెట్టాలని సూచన

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య మాటల యుద్ధం ముదిరింది. మేక్రాన్‌ను 'భార్యా బాధితుడు' అంటూ ట్రంప్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపై మేక్రాన్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం తనకు లేదని, అవి ఒక దేశ అధ్యక్షుడి స్థాయికి ఏమాత్రం తగవని ఆయన హితవు పలికారు. అమెరికా అధ్యక్ష భవనంలో ఇటీవల జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. మేక్రాన్ సతీమణి బ్రిగిట్టే ఆయనను చాలా దారుణంగా చూస్తుందని ఎగతాళి చేశారు. గతంలో మేక్రాన్ దవడకు తగిలిన గాయం గురించి ప్రస్తావిస్తూ.. ఆ దెబ్బ నుంచి ఆయన ఇంకా కోలుకోలేదని పరిహసించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీసింది. గతంలో బ్రిగిట్టే తన భర్తను తోసివేసినట్లు ఉన్న ఒక వీడియో వైరల్ కావడాన్ని సాకుగా తీసుకుని ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

### హుందాతనం ముఖ్యం:

ప్రస్తుతం సియోల్ పర్యటనలో ఉన్న మేక్రాన్, ట్రంప్ తీరును ఎండగట్టారు. ఇలాంటి వ్యక్తిగత విషయాలపై సమయం వృధా చేయడం కంటే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ వంటి కీలక అంతర్జాతీయ అంశాలపై అమెరికా దృష్టి పెడితే మంచిదని సూచించారు. ఫ్రాన్స్ చట్టసభ సభ్యులు కూడా ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మిత్రదేశాల అధినేతల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటం దౌత్యపరంగా ఆమోదయోగ్యం కాదని వారు స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా, ఫ్రాన్స్ మధ్య ఉన్న సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# కన్నుల పండుగగా రథోత్సవాలు



**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం రోజున సీతారామచంద్ర రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల రథోత్సవాలు ఘనంగా వందలాది భక్తులు చూస్తుండగా కన్నుల పండువగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, రథాలను రథాలగైన నుండి ఊరి పొలిమేర వరకు తీసుకెళ్లి వచ్చారు, ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించి కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించినట్లు చేశారు , ఉత్సవాలను చూడడానికి చిన్నలు, పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సురేందర్



**రామారెడ్డి రాజమద్ర న్యూస్:** కామారెడ్డి శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన రామారెడ్డి మండలం– ఉప్పల్వాయి గ్రామ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ నాయకుడు ఆల పర్వారెడ్డి గారి కుమార్తె వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే గారి వెంట రామారెడ్డి మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, కొత్తల గంగారం, కాల హనుమాన్లు, గ్రామస్తులు ఉన్నారు.

# నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి

- పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అనుమానమొస్తే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారమివ్వండి
- కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన



**రాజముద్ర న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 02:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

# లక్షెట్టిపేటలో చైన్ స్నాచింగ్: పూలు కోస్తున్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెల తాడు అపహరణ

**రాజముద్ర న్యూస్, లక్షెట్టిపేట, ఏప్రిల్ 02:** పట్టణంలో చైన్ స్నాచర్లు మరోసారి రెచ్చిపోయారు. ఉదయం వేళ ఇంటి వద్ద పూలు కోస్తున్న ఓ మహిళ మెడలోంచి దుండగులు బంగారు పుస్తెల తాడును అపహరించిన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని బీట్ బజార్ వాసవి మాత ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండ లచ్చన్న సతీమణి ఉదయం పూట ఇంటి బయట పూలు తెంపుతున్నారు. అదే సమయంలో మోటార్ సైకిల్ పై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమెను గమనించారు. క్షణాల వ్యవధిలో ఆమె సమీపంలోకి వచ్చి, మెడలోని బంగారు పుస్తెల తాడును లాక్కొని ద్విచక్రవాహనంపై పరారయ్యారు. ఊహించని ఈ పరిణామంతో బాధితురాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బాధితుల సమాచారం మేరకు లక్షెట్టిపేట పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి, బాధితురాలి నుండి దుండగుల ఆనవాళ్లకు సంబంధించిన ప్రాథమిక వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు పరిసర ప్రాంతాల్లోని, అలాగే ప్రధాన రహదారుల వద్ద ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు జల్లెడ పడుతున్నారు. చోరీకి గురైన బంగారం ఎంత బరువు ఉంటుంది, నిందితులు ఎటువైపు పారిపోయారు అనే దానిపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఉదయం పూటే, జన సంచారం ఉండే ప్రాంతంలో ఈ చైన్ స్నాచింగ్ జరగడంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిఘా పెంచి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# హనుమాన్ విజయోత్సవ యాత్ర

## భక్తులు బ్యాండ్ మేళాలతో జై హనుమాన్, జై శ్రీరామ్ అని నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర వైభవంగా జరిగింది. బెజగం కేశవ్, చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బాపునగర్ శ్రీ దశాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర గుల్‌మోహర్ పార్క్, తరానగర్, లింగంపల్లి, చందానగర్, గంగారాం మార్గాల మీదుగా హుడా కాలనీ హనుమాన్ దేవాలయం వరకు సాగింది. భక్తులు బ్యాండ్ మేళాలు, "జై హనుమాన్–జై శ్రీరామ్" నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ యాదవ్, రాజు యాదవ్, గోవర్ధన్ గౌడ్, వినయ్ కుమార్ గౌడ్, రవి యాదవ్, నవత రెడ్డి, నర్సింహ గౌడ్, రంగనాయకులు గౌడ్, పాండు గౌడ్, రాకేష్ దూబే, గోపాల్ యాదవ్, రాజు గుప్తా, దత్తు, సాయి కిరణ్ గౌడ్, సుమన్, అరవింద్ గౌడ్, హరి కృష్ణ చారి, సాయి ముదిరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ సీఎంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము



- కేరళలో విద్యారంగానికి బడ్జెట్లో 24% నిధులు కేటాయింపు
- తెలంగాణలో కేవలం 8 శాతం మాత్రమే కేటాయింపు
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** కేరళలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. నరేంద్ర మోడీ విజయన్ ఒకటే అని చెప్పడం ఆయన రాజకీయ తెలివితేటల అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. కేరళ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్లో 24% నిధులు కేటాయిస్తున్నారని, తెలంగాణలో మొన్న బడ్జెట్ సమావేశాలలో కేవలం 8 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని హేళన చేశారు. కేరళలో పేదలందరికీ నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందుతుందని, కానీ తెలంగాణలో ప్రభుత్వ వైద్య రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఆరు గ్యారెంటీలలో కేవలం ఉచిత బస్సు తప్ప మిగిలిన ఏ హామీని అమలు చేయడం లేదని అన్నారు. మహిళలకు నెలకు 2500, కౌలు రైతులకు సంవత్సరానికి 12000, రైతు భరోసా నిధుల పెంపు తదితర ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. కేరళలో కడుపేదలు లేని రాష్ట్రంగా నీతి అయోగ్ ధ్రువీకరించిందని, తెలంగాణలో కడుపేదలు లేని తెలంగాణను తీర్చిదిద్దడం మీకు సాధ్యమవుతుందా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బిజెపిపై అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి, కేరళ ముఖ్యమంత్రికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ముంజగల ప్రభుదాస్, ఏనుగు మల్లారెడ్డి, ఎర్రవల్లి శ్రీనివాస్, సిపిఎం పార్టీ నాయకులు సాయిబాబా, నరసింహ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్న చేవెళ్ల బీజేపీ నాయకులు

## సర్దార్ పాపన్న ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపు



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అతెల్లి అనంత రెడ్డి అన్నారు. గురువారం ఆయన సర్దార్ పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటితరం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు చాకల శ్రీను, మధుకర్, గణేష్, అశోక్, జయసింహ, నాగరాజు, జంగయ్య తదితరులు పాల్గొని పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.

# మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైన గ్రామసభ



**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రారంభమైన గ్రామసభ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జయజయ హే తెలంగాణ రాష్ట్ర గీతం తో గ్రామ సభ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సందేశాన్ని సర్పంచ్ వినిపించారు.ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పథకాల వివరాలు , లబ్ధిదారుల సంఖ్యను ప్రకటించారు:

రైతు భరోసా పథకం కింద – 342 మంది రైతులు
ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద – 11 మంది లబ్ధిదారులు
గృహ జ్యోతి పథకం కింద – 167 మంది
సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ కింద – లబ్ధిదారులు లేరు
చేయూత పథకం కింద – 194 మంది
కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద – 7 మంది
రేషన్ కార్డుల కింద – 22 మంది

అలాగే, ప్రభుత్వ పథకాలకు అర్హులైన, ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ గ్రామసభ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్ధిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చలు జరపడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించడం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500/–కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ వంటి ప్రధాన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించబడుతుందని అదేవిధంగా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు బోనస్, పెన్షన్లు వంటి కొత్త పథకాల పై కూడా వివరాలు అందించబడతాయని గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,పథకాల లబ్ధిదారులు అందరూ భాగస్వాములు కావాలని, గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత కేటాయించి, సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజలందరూ ఈ గ్రామ సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ పథకాల పై పూర్తి సమాచారం తెలుసుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాలేహా సుల్తానా, జిల్లా అధికారులు, మండలాధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మాసాని గూడ గ్రామం గుండా బస్సు సౌకర్యం కల్పించడం సంతోషకరం






**సర్పంచ్ బద్రి అర్చన ప్రభుగౌడ్**

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ నుండి వయా సిద్దులూర్, తంగడ పల్లి, మాసాని గూడ మీదుగా శంకర్ పల్లికి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషకరంగా ఉందని మాసాని గూడ గ్రామ సర్పంచ్ బద్రి అర్చన ప్రభుగౌడ్ అన్నారు. గురువారం వికారాబాద్ బస్ డిపోకు చెందిన బస్సును వికారాబాద్ నుండి మాసాని గూడ మీదుగా సర్వీస్ మొదలుపెట్టడంతో గ్రామ సర్పంచ్ బద్రి అర్చన ప్రభు గౌడ్, ఉప సర్పంచ్ పట్లోళ్ల భూ లక్ష్మమ్మ, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామస్తులతో కలిసి బస్సుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తమ గ్రామం నుండి నేరుగా వికారాబాద్ వెళ్లాలంటే శంకర్ పల్లికి వెళ్ళి అక్కడి నుండి బస్సు లేదా రైలు ప్రయాణం చెయ్యాల్సి వస్తుందని, ఇప్పుడు ఆ ఇబ్బందులు పడకుండా నేరుగా వికారాబాద్ కు ప్రయాణం కొనసాగించవచ్చని తెలిపారు. అలాగే సిద్ధులూరు, దన్నారం మొదలగు గ్రామాల ప్రజలు శంకర్ పల్లి రావాలంటే వికారాబాద్ వెళ్లి అటు నుంచి ప్రయాణం చేయవలసి వచ్చేదని, ఈ బస్సు సర్వీస్ తో వికారాబాద్ వెళ్ళకుండా నేరుగా శంకర్ పల్లికి వచ్చే అవకాశం ఏర్పడిందని తెలిపారు. దీనితో సమయం ఆదాతో పాటు, ప్రజలకు నేరుగా ప్రయాణం కొనసాగించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ బస్సు సర్వీసును గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రొద్దటూర్‌లో 50 మంది ఎస్సీ రైతుల ఆవేదన





- **మోసపూరిత భూస్వాధీనం,**
- **జి ఓ 111 ఉల్లంఘనపై తహసీల్దార్‌కు ఫిర్యాదు**

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం ప్రొద్దటూర్ గ్రామంలో 50 మంది ఎస్సీ (మాల,మాదిగ) రైతులు తమ పూర్వీకుల వ్యవసాయ భూములను మోసపూరితంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తూ శంకర్ పల్లి తహసీల్దార్‌కు సంయుక్త ఫిర్యాదు సమర్పించారు. సర్వే నంబర్లు 240, 241,249లో ఉన్న 24 ఎకరాలు 39 గుంటల భూమి తమ జీవనాధారం అని రైతులు పేర్కొన్నారు. రైతుల ఆరోపణల ప్రకారం సమ్మిట్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు చెందిన ఎర్రం విక్రాంత్ రెడ్డి, బలంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు తమ భూములను కొనుగోలు చేస్తామని చెప్పి మోసం చేసినట్లు తెలిపారు. రూ.150 లక్షలకు కొనుగోలు చేస్తామని చెప్పి, తప్పుడు ఒప్పంద పత్రాలపై సంతకాలు తీసుకుని, ఎలాంటి చెల్లింపులు చేయకుండా భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అనంతరం భూముల చుట్టూ కంచె వేసి, తమను పొలాల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఇంకా సినిమా నిర్మాత డి.వి.వి.దానయ్యతో పాటు మరికొందరు వ్యక్తులు కుట్ర పన్ని భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించారని రైతులు ఆరోపించారు. భూములపై 15 అడుగుల ఎత్తైన గ్రానైట్ గోడ నిర్మించి, సినిమా షూటింగ్ కోసం కమర్షియల్ షెడ్లు నిర్మించారని తెలిపారు. ఇది జీ.ఓ. 111 నిబంధనలకు వ్యతిరేకమని వారు అన్నారు. ఈ భూములు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటి వనరుల క్యాచ్‌మెంట్ జోన్ పరిధిలో ఉండడంతో, అక్కడ ఎలాంటి నిర్మాణాలు నిషేధం ఉన్నప్పటికీ, భారీ నిర్మాణాలు చేపట్టడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శబ్ద, గాలి కాలుష్యంతో పాటు, నీటి వనరుల కాలుష్యం పెరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే పంచాయతీ సెక్రటరీ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ, అవి కొనసాగుతున్నాయని రైతులు ఆరోపించారు. అలాగే ఇటీవల ఉస్మాన్‌సాగర్ సమీపంలో కాలుష్య నీటిని అక్రమంగా పారబోసిన ట్యాంకర్‌ను పట్టుకున్న ఘటనను కూడా వారు ప్రస్తావించారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదైనట్లు తెలిపారు. తమ ఫిర్యాదులపై ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రైతులు. వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, భూములను తిరిగి తమకు అప్పగించాలని కోరుతున్నారు. జీ ఓ111 నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వాడవాడలో అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**రాజముద్ర న్యూస్, మంథని, ఏప్రిల్ 02:**శ్రీ పవనసుత అంజనీపుత్ర హనుమాన్ జయంతి వేడుకలు గురువారం మంథని పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల సందర్శనతో ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చైత్రమాసం పౌర్ణమితి రోజున శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి జననం వైశాఖ మాసం కృష్ణ దశమి కర్కాటక లగ్నం పూర్వాభాద్ర నక్షత్రంలో వైదృతి యోగంలో అంజనా దేవి ఆంజనేయస్వామికి జన్మనిచ్చింది. కాబట్టి వైశాఖ మాసంలో కూడా హనుమాన్ జయంతి జరుపుకోవడం అనాదిగా వస్తుంది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట, రావులచెరువు కట్ట, పెంజేరుకట్ట, వాగు గడ్డ, బోయినపేట గ్రామంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని పెంగేరి కొట్ట హనుమాన్ దేవాలయంలో నెల రోజులపాటు ఘనంగా భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం చక్రిభజన కార్యక్రమంలో అన్ని వాళ్లకు చెందిన భక్తులు భజనలో పాల్గొన్నట్లు ఆలయ నిర్వాహకులు దహగం లింగన్న, లోకే మనోహర్, టక్కేగారి రాధాకృష్ణ, లోకే శరత్, చిలప్ప గారి శివ లు తెలిపారు. శుక్రవారం అన్ని దేవాలయాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.


**అతులిత బలధామ హనుమా హనుమ ద్విజయోత్సవం**

ఉత్తరాది వారికి చైత్ర పూర్ణిమ హనుమజ్జయంతి. దానినే మనవారు హనుమద్విజయోత్సవం అంటారు. ఒరియా ప్రజలు మేష సంక్రాంతినాడు హనుమజ్జయంతి జరిగినట్లు భావిస్తారు. తమిళనాట మార్గశిర అమావాస్య నాడు హనుమజ్జయంతిని నిర్వహిస్తారు. మార్గశిరంలోనే శుద్ధ త్రయోదశి తిథిని కన్నడ ప్రజలు జరుపుకుంటారు. ఆనాడే తెలుగునాట హనుమద్వ్రతం చేసుకునే ఆచారం ఉంది.



జ్యేష్ఠమాసంలో సువర్చలా హనుమంతుల కల్యాణం నిర్వహిస్తారు. హనుమంతుని భక్తులకు ఎన్నడూ అపజయం లేదు. ఓటమి లేదు. లక్ష్యసాధనలో తనకంటూ ఒక నిర్దుష్ట మార్గాన్ని ఆచరణాత్మకంగా ప్రకటించిన కార్యసాధకుడు. అమేయ బలపరాక్రమ సంపన్నుడైనా అంతా రామనామ మహిమ అనే ఒక్కమాటతో అచంచలమైన స్వామిభక్తిని ప్రకటించే దాసానుదాసుడు. ఇన్ని సుగుణాల కలబోత కనుకనే ఆంజనేయుడు అందరి దైవం. చైత్రపౌర్ణమికి భక్తులు హనుమద్దీక్షా స్వీకారం చేస్తారు. హనుమద్దీక్షా పరులకు శారీరక మానసిక రుగ్మతలు, భూత ప్రేత పిశాచ బాధలు తొలగి సుఖ శాంతులు కలుగుతాయి. దీక్షా నియమాలను పాటించగలిగే వారందరూ ఈ దీక్షాస్వీకారానికి అర్హులే. హనుమంతుని కంటే గొప్పదైవం లేదని మహర్షులందరూ నిర్ణయించారంటుంది వానరగీత. కలియుగంలో హనుమను ఒక్కడిని సేవిస్తే సకల దేవతలనూ ఉపాసించినట్లే అని ఈశ్వరుడే స్వయంగా చెప్పాడు. హనుమజ్జయంతినాడు ఆంజనేయుని పూజిస్తే సకల శుభాలు లభిస్తాయి. అంజనాదేవి, కేసరి దంపతులకు చిరకాలం సంతానం కలగలేదు. భర్త అనుమతి తీసుకుని అంజన వేంకటాద్రికి వెళ్లి శివుని కోసం తపస్సు చేసింది. వాయువు ఆమెకు రోజూ ఒక ఫలం" ఆహారంగా అందించేవాడు. ఆ ఫలం మాత్రమే తింటూ ఆమె వేయి సంవత్సరాలు తపస్సు చేసినట్లుగా పరాశర సంహిత చెబుతోంది. అంజన' తపస్సు చేయడం వల్ల ఏడుకొండలలో ఒక కొండకు అంజనాద్రి అని పేరువచ్చినట్లు బ్రహ్మాండపురాణంలోని తీర్థఖండంలో" ఉంది. పూర్వం ఒక పండుగ రోజున పారతీ పరమేశ్వరులు వేంకటాద్రికి వచ్చారు. అక్కడి వాతావరణానికి పులకించిన పార్వతి భర్తతో "మనమిద్దరం వానర రూపాలలో క్రీడిద్దాం" అని కోరింది. శివుడు సరే అనడంతో పార్వతి గర్భం ధరించింది. శివ పురాణంలోని కుమార ఖండంలో చెప్పినట్లు శివ తేజస్సు పార్వతి గర్భం నుంచి సంతాన రూపంలో బయటకు వస్తే అది దేవతలను, దానవులను కూడా సమానులను పీడిస్తుంది. అందుకే పార్వతి తన గర్భంలో ఉన్న రుద్రవీర్యాన్ని భరించమని అగ్నికిచ్చింది. అగ్నికూడా భరించలేక వాయువుకిచ్చాడు. వాయువు ఆ రుద్రవీర్యాన్ని చాలాకాలం భరించి భద్రపరిచాడు. సంతానం కోసం వేంకటాద్రిపై తపస్సు చేస్తున్న అంజనా దేవి చేతిలో ఫలం రూపంలో ఆ రుద్రవీర్యాన్ని ఉంచాడు. అంజన గర్భం ధరించింది. భర్తకు దూరంగా తపస్సులో ఉన్న తనకు గర్భం ఎలా వచ్చిందా అని ఆమె చింతిస్తూ ఉండగా శివుని వాణి వినవచ్చింది."అంజనా! నీవు ఉత్తమురాలివి. నీకు శీలభంగం కాలేదు. ఈశ్వరానుగ్రహం వల్ల నీ గర్భం నుంచి ఒక మహానుభావుడు పుడతాడు. నీ పేరు మీదుగా ఆంజనేయుడని పేరు పొందుతాడు. నీ భర్తకు కూడా ఈ విషయం చెబుతాను. అతడు నిన్ను ఆదరిస్తాడు." ఆకాశవాణి పలుకులకు అంజనాదేవి సంతోషించింది. ఈ విషయం శివుడి ద్వారా తెలుసుకున్న అంజన భర్త కేసరి కూడా బ్రహ్మానందం పొందాడు. ఆంజనేయుని జననకాలం గురించి పరాశర సంహిత చెప్పిన వివరాలివి. వైశాఖ మాస కృష్ణ దశమి శనివారం, మధ్యాహ్న వేళ కర్కాటక లగ్నం. పూర్వాభాద్ర నక్షత్రంలో వైదృతి యోగంలో అంజనాదేవి ఆంజనేయునికి జన్మనిచ్చింది. ఆయన జననం పొందిన స్థలమే ఏడుకొండలలో ఒకటైన అంజనాద్రిగా ప్రసిద్ధిగాంచింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



**రాజముద్ర న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 02:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జగిత్యాల్ రోడ్ లోని వసుధ కన్వెన్షన్ హాల్‌లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (SUDA) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తొలగించడం చాలా అన్యాయం

**రోడ్డున పడ్డ దళిత మహిళ కార్మిక కుటుంబాలు**



**రాజముద్ర న్యూస్, మంథని, ఏప్రిల్ 02:** ఆర్టీసీ యాజమాన్యం తొలగించిన స్విపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు స్వీపింగ్ కార్మికులతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడకు చెందిన నిరుపేద దళిత మహిళలు గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో స్లీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు ఉద్యోగాల కుదింపు పేరుతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను తొలగించడం చాలా అన్యాయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కు దోచని స్థితిలో నిరుపేద దళిత కార్మిక కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంటనే స్పందించి నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళ కార్మికులను విధుల్లోకి తీసుకొని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏల్పుల సురేష్ కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు, రవి, స్వీపింగ్ కార్మికులు రాజమణి, రాజేశ్వరి, వెంకటమ్మ, శంకరమ్మ, రాజేశ్వరి, మమత, స్వరూప పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు



**రాజముద్ర న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 02:** శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సతీసమేతంగా హాజరయ్యారు. కరీంనగర్ – జగిత్యాల మార్గంలో గల వసుధ కన్వెన్షన్ లో గురువారం జరిగిన ఈ పెళ్లి వేడుకకు సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ తదితరులు ఉన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్**



**రాజముద్ర న్యూస్, కరీంనగర్, ఏప్రిల్ 02:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.



# ఐపీఎల్ 2026లో అరుదైన సంఘటనలు

### అభిమానులను ఆశ్చర్యపరుస్తోన్న ఫలితాలు!

### ఐపీఎల్ 2026 ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు

### అభిమానులకు అసలైన మజాను అందిస్తున్న ఐపీఎల్

**ఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులకు అసలైన మజాను అందిస్తున్నాయి. బ్యాటర్ల ధనాధన్ ఇన్నింగ్స్, బౌలర్ల మ్యాజిక్ బౌలింగ్, సూపర్ క్యాచ్‌లతో ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. అయితే తొలి నాలుగు మ్యాచ్‌లలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నాలుగు మ్యాచ్‌లలో ఒకే తరహా ఫలితాలు రావడంపై అభిమానుకు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2026లోని మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో ఓ ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. అన్ని మ్యాచ్‌ల్లో హోమ్ జట్లు విజయం సాధించాయి. అదే సమయంలో చేజింగ్ చేసిన జట్లే గెలిచాయి. అంతేకాదు ప్రతి మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుని.. విజయం సాధించాడు. ఈ మూడు అంశాలు నాలుగు మ్యాచ్‌ల్లో ఒకేలా పునరావృతం కావడం విశేషం. ఈ మ్యాచ్‌ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఓడిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. ఈ తరహా అరుదైన ఫలితాలు క్రికెట్‌లో చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణంగా ప్రతి మ్యాచ్‌లో పరిస్థితులు, పిచ్, జట్టు ప్రదర్శన మారుతూ ఉంటాయి. కానీ ఈసారి మాత్రం నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే విధమైన ఫలితాలు రావడం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. ఐపీఎల్ 2026 ప్రారంభమే ఇలా ఆసక్తికరంగా సాగుతుండటం ఈ సీజన్‌పై మరింత ఉత్కంఠను పెంచుతోంది. ఇక ముందు మ్యాచ్‌ల్లో కూడా ఇలాంటి ట్రెండ్స్ కొనసాగుతాయా లేదా అనే ఆసక్తి అందరిలో నెలకొంది.

# ఐపీఎల్‌లో ఆడేందుకు కోర్టును ఆశ్రయించిన శ్రీలంక బౌలర్

**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెటర్ నువాన్ తుషార కోర్టును ఆశ్రయించారు. ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొలంబో జిల్లా కోర్టులో అతను కేసు దాఖలు చేశాడు. ఐపీఎల్‌లో ఆడే హక్కును కల్పించాలని లంక కోర్టును అతను కోరాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లంక క్రికెట్ బోర్డు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఫిట్‌నెస్ సరిగా లేని కారణంగా తుషారకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు బోర్డు తిరస్కరించింది. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు అతనికి క్లియరెన్స్ దక్కలేదు. వాస్తవానికి 31 ఏళ్ల క్రికెటర్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. కానీ లంక బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు అతను కోర్టును ఆశ్రయించాడు. ఏప్రిల్ 9వ తేదీన ఈ కేసుపై విచారణ జరగనున్నది.




# ఈడెన్ లో 'సన్ రైజర్స్' సంచలనం

### కేకేఆర్ పై 65 పరుగుల భారీ తేడాతో ఎస్ఆర్ హెచ్ ఘన విజయం

### క్లాసెన్, అభిషేక్, హెడ్ విధ్వంసకర బ్యాటింగ్.. 226 పరుగుల స్కోరు

### ఉనద్కత్, మలింగ దెబ్బకు 161 పరుగులకే కుప్పకూలిన కోల్ కతా

**కోల్‌కతా, ఏప్రిల్ 2:** ఐపీఎల్ తాజా సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్) అదరగొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ (కే కే ఆర్) తో జరిగిన మ్యాచ్ లో ఆల్ రౌండ్ షోతో సత్తా చాటింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 65 పరుగుల భారీ తేడాతో కే కే ఆర్ ను సొంత గడ్డపైనే చిత్తు చేసింది. టాస్ గెలిచిన కే కే ఆర్ కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ కు దిగిన ఎస్ ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన కోల్ కతా 16 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయింది.


### దంచికొట్టిన టాప్ ఆర్డర్..

తొలుత బ్యాటింగ్ చేపట్టిన సన్ రైజర్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలతో చెలరేగారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు అద్భుతమైన ఊపు తీసుకొచ్చాడు. యువ సంచలనం అభిషేక్ శర్మ సైతం అదే పంథాలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 21 బంతుల్లో 48 పరుగులు సాధించి స్కోరు బోర్డును రాకెట్ వేగంతో పరుగులు పెట్టించాడు. మిడిలార్డర్ లో వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ బాధ్యతాయుతంగా ఆడుతూనే భారీ షాట్లతో అలరించాడు. 35 బంతుల్లో 52 పరుగులతో అర్ధ శతకం పూర్తి చేసుకుని ఎస్ ఆర్ హెచ్ భారీ స్కోరుకు బాటలు వేశాడు. కే కే ఆర్ బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ 41 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సన్ రైజర్స్ జోరుకు కాస్త కళ్లెం వేసే ప్రయత్నం చేశాడు. వైభవ్ అరోరా 2 వికెట్లు, అనుకూల్ రాయ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

### తేలిపోయిన కేకేఆర్ బ్యాటర్లు..

227 పరుగుల కష్టమైన లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ కు ఆదిలోనే కష్టాలు మొదలయ్యాయి. సన్ రైజర్స్ బౌలర్ల కట్టుదిట్టమైన బంతులకు కే కే ఆర్ బ్యాటర్లు పెవిలియన్ కు క్యూ కట్టారు. అంగ్ క్రిష్ రఘువంశీ 29 బంతుల్లో 52 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. చివర్లో రింకూ సింగ్ (25 బంతుల్లో 35 పరుగులు), ఓపెనర్ ఫిన్ అలెన్ (7 బంతుల్లో 28 పరుగులు) మెరుపులు మెరిపించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రన్ రేట్ భారీగా పెరిగిపోవడంతో ఒత్తిడికి లోనైన కే కే ఆర్ 16 ఓవర్లలోనే 161 పరుగులకు కుప్పకూలింది. ఎస్ ఆర్ హెచ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశారు. పేసర్ జయదేవ్ ఉనద్కత్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 21 పరుగులకే 3 వికెట్లు తీసి కోల్ కతా పతనాన్ని శాసించాడు. ఈషాన్ మలింగ 2, నితీశ్ కుమార్ రెడ్డి 2 వికెట్లు పడగొట్టి జట్టు ఘన విజయంలో కీలక పాత్ర పోషించారు. పక్కా ప్రణాళికతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఏ దశలోనూ కోల్ కతాకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు.








# లుంగి ఎంగిడి అద్భుత బంతి..

### నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా!

### 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడేశాయి

### ఎన్నో అద్భుత క్షణాలను ఆస్వాదించాం

### ప్రత్యేకంగా నిలిచిన లుంగి ఎంగిడి బంతి

### నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ప్రారంభమై ఐదు రోజులు కాగా.. అన్ని జట్లు ఒక్కో మ్యాచ్‌ను ఆడేశాయి. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో ఎన్నో అద్భుత క్షణాలను మనం ఆస్వాదించాం. అద్భుత బ్యాటింగ్, సూపర్ క్యాచ్, బెస్ట్ బౌలింగ్ గణాంకాలు నమోదు కాగా.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో నమోదైన ఒక బంతి మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి వేసిన ఆ అద్భుత డెలివరీ ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 'బెస్ట్ బాల్'గా నిలిచింది. మొట్టమొదటిసారి ఐపీఎల్‌లో ఢిల్లీ తరఫున ఆడుతున్న లుంగి ఎంగిడి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్‌ను ఔట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. బంతిని ముందుకు వచ్చి ఆడాలని ప్రయత్నించిన పూరన్.. ఎంగిడి వేసిన యార్కర్‌కు బలైపోయాడు. యార్కర్ లెంత్‌లో కచ్చితంగా పడిన ఆ బంతి పూరన్ ఏమీ చేయలేకపోయాడు. సరైన టైమింగ్‌తో డిఫెన్స్ ఆడకపోతే.. ఎలాంటి బ్యాటర్ అయినా ఔట్ అవ్వాల్సిందే అన్నట్లుగా ఆ డెలివరీ నిలిచింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'లుంగి ఎంగిడి అద్భుత బంతి', 'నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



రాజముద్ర

## గొప్ప సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉంది : కాజల్



పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త విరామం ఇచ్చిన టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్, ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్టుతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇటీవల 'భగవంత్ కేసరి', 'కన్నప్ప' వంటి చిత్రాల్లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రామాయణ' చిత్రంలో భాగమైనట్లు అధికారికంగా ప్రకటించింది. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ నితీష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పౌరాణిక గాథలో కాజల్ కీలక పాత్ర పోషిస్తోంది.

గత కొద్దికాలంగా ఈ సినిమాలో కాజల్ రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనుందని వార్తలు రాగా, తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఆ వార్తలను నిజం చేసింది. రామాయణ గ్లింప్స్‌ను షేర్ చేస్తూ.. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగారు. ఇప్పుడు యావత్ ప్రపంచం మొత్తం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోబోతోంది. ఇలాంటి ఒక గొప్ప దృశ్యకావ్యంలో నేను కూడా భాగమైనందుకు చాలా గర్వపడుతున్నాను" అని ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. అయితే, కాజల్‌ను సీత పాత్రలో చూడాలనుకున్న అభిమానులు, ఆమె మండోదరిగా నటిస్తుండటంతో కొంత నిరాశ వ్యక్తం చేసినా, ఆమె నటనపై మాత్రం భారీ అంచనాలు పెట్టుకున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ డియోల్ వంటి దిగ్గజ నటులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం ఈ ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. చందమామ కాజల్ ఈ క్రేజీ ప్రాజెక్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## నేటి నుంచి టాలీవుడ్‌లో పర్సంటేజీ విధానం ప్రారంభం



టాలీవుడ్ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న 'రెంటల్' వివాదానికి తెరపడింది. తెలంగాణలోని థియేటర్ యాజమాన్యాలు ఇకపై రెంటల్ విధానాన్ని రద్దు చేసి, వసూళ్లలో వాటా పంచుకునే 'పర్సంటేజీ సిస్టమ్' అమలు చేయాలని నిర్ణయించాయి. ఈ కొత్త విధానానికి రాష్ట్రంలోని 23 ప్రధాన థియేటర్లు ఇప్పటికే అంగీకారం తెలిపాయి. ఏప్రిల్ 3 నుంచి ఈ విధానం అధికారికంగా అమల్లోకి రానుంది. దీంతో డిస్ట్రిబ్యూటర్లపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. మఇప్పటి వరకు సినిమా ఫలితంతో సంబంధం లేకుండా థియేటర్లకు స్థిర అద్దె చెల్లించాల్సి వచ్చేది. సినిమా ఫ్లాప్ అయితే డిస్ట్రిబ్యూటర్లు భారీ నష్టాలను ఎదుర్కొనేవారు. కానీ కొత్త విధానంలో వసూళ్ల ఆధారంగా ఆదాయం పంచుకుంటారు. సినిమా హిట్ అయితే లాభాలు ఇద్దరికీ దక్కుతాయి, లేకపోతే నష్టాన్ని కూడా భాగస్వామ్యం చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా చిన్న, మధ్యస్థాయి సినిమాలకు ఈ మార్పు కొంత ఉపశమనం కలిగించనుంది.



## ఆ చూపు.. ఆ వయ్యారం.. ఎల్లో డ్రెస్సులో పాయల్ అండ్ క్యూట్ షో

పాయల్ రాజ్ పుత్ తాజాగా షేర్ చేసిన ఎల్లో అవుట్‌ఫిట్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. క్యూట్ స్మైల్‌తో మెరిసిపోతూనే, తన నడుము సొగసును వయ్యారంగా ప్రదర్శిస్తూ ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ ట్రెండీ అండ్ గ్లామరస్ లుక్‌తో ప్రగ్యా సోషల్ మీడియాలో సెగలు రేపుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## సెన్సార్ పూర్తి చేసుకున్న డెకాయిట్

వరుస విజయాలతో మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్న హీరో అడవి శేష్ తాజాగా 'డెకాయిట్' చిత్రంలో హీరోగా నటించారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో, చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసినట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.






## శింబుతో మీనాక్షి రొమాన్స్

కోలీవుడ్ స్టార్ హీరో శింబు ప్రస్తుతం 'అరసన్' షూటింగ్‌లో నిమగ్నమై ఉన్నారు. ఈ మధ్యలోనే ఆయన కొత్త ప్రాజెక్ట్ STR 51పై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను యువ దర్శకుడు అశ్వత్ వైరముత్తు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో శింబుకు జోడీగా ముగ్గురు హీరోయిన్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే మీనాక్షి చౌదరి పేరు ఫైనల్ అయ్యిందని ప్రచారం జరుగుతుండగా, రుక్మిణి వసంత్, మృణాల్ ఠాకూర్‌లతో కూడా చర్చలు కొనసాగుతున్నాయట. ఇక అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించే అవకాశముందన్న వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొస్తోంది. అయితే హీరోయిన్‌ల ఎంపికపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది.



## లైట్ పింక్ గౌన్‌లో వేదిక గ్లామర్ షో..

తన నటనతో పాటు అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి వేదిక తమిళ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు పొందింది. పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ ఇటీవలి కాలంలో వెబ్ సిరీస్‌లలో కూడా తన సత్తా చాటుతోంది. ఇటీవల 'యక్షిణి' వెబ్ సిరీస్‌లో కనిపించి ప్రేక్షకులను మెప్పించింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండే వేదిక, తరచూ తన ఫోటోషూట్‌లతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫోటోలలో లైట్ పింక్ కలర్ స్టోన్ ఎంబ్రాయిడరీ లాంగ్ గౌన్‌లో వేదిక స్టైలిష్‌గా మెరిసింది. స్లీవ్‌లెస్ డిజైన్, చిన్ని డీటెయిల్స్‌తో ఆమె లుక్ మరింత గ్లామర్‌ను హైలైట్ చేస్తూ అభిమానులను ఆకర్షిస్తోంది.



## రూమర్స్‌కు చెక్ పెట్టిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదలపై గత కొన్ని రోజులుగా వస్తున్న వాయిదా వార్తలకు స్వయంగా ఆయన క్లారిటీ ఇచ్చారు. మొదట ఏప్రిల్ 30న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కారణంగా జూన్‌కు మారిందన్న ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. అయితే ఈ రూమర్స్‌పై స్పందించిన రామ్ చరణ్, సినిమా వాయిదా పడడం లేదని స్పష్టంగా తెలిపారు. 'రాకాస' మూవీ టీమ్‌తో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని చెప్పి, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు సూచించారు. ఇకపోతే, షూటింగ్ ఇంకా పూర్తి కాలేదనే టాక్ నేపథ్యంలో సినిమా సమయానికి సిద్ధమవుతుందా అన్న సందేహాలు మాత్రం కొనసాగుతున్నాయి. అయినప్పటికీ చరణ్ ఇచ్చిన క్లారిటీతో

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com